క్లుప్తంగా

పోటీతత్వంతోనే లక్ష్యాలు సాధ్యం



విద్యార్థులతో మాట్లాడుతున్న గ్రంథాలయాధికారి

దెందులూరు: పోటీతత్వం ప్రాథమిక స్థాయి నుంచి అలవర్చుకోవాలని పోతునూరు గ్రంథాలయ అధికారి జి.రాంబాబు అన్నారు. బుధవారం పోతునూరు గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో రిసోర్స్ పర్సన్ సునీల్ మాట్లాడుతూ విద్యార్థులు విద్య, క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నెల రోజుల పాటు క్రమం తప్పకుండా గ్రంథాలయాలకు వచ్చి వేసవి విజ్ఞాన శిక్షణా తరగతుల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ, వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులను అభినందించారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమడోలు: సెక్షన్‌లోని సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల నిమిత్తం ఈ నెల 6వ తేదీ శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ శివాజీ బుధవారం తెలిపారు. గుండుగొలను ఫీడర్ పరిధిలోని నాగహనుమాన్ ఇండస్ట్రియల్, సూరప్పగూడెం ఆక్వా కల్చర్, పోలసానిపల్లి ఆక్వా కల్చర్, సూరప్పగూడెం ప్రధాన కేంద్రం ఫీడర్లకు, భీమడోలు, పోలసానిపల్లి, పాతూరు, దిగిలుపాటి దిబ్బ గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఆయన తెలిపారు. రైతులు, వినియోగదారులు గమనించి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం

దెందులూరు: కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం గారపాటి హైమావతి దేవి ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపడతారని ఎంపీడీవో కె.శ్రీదేవి తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఉన్నత పాఠశాల హెచ్ఎం వల్లపట్ల విజయకుమార్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు మొక్కలు నాటుతారని ఎంపీడీవో తెలిపారు.

సుజుకి న్యూ యాక్సెస్ 125 విడుదల



న్యూ యాక్సెస్ 125ను లాంచ్ చేస్తున్న శేషు

ఏలూరు (టూటౌన్): శ్రీ కృష్ణా సుజుకి ఆధ్వర్యంలో హోటల్ ఎన్ ఏలూరులో న్యూ యాక్సెస్ 125 టీఎఫ్‌టీ కలర్డ్ డిస్‌ప్లే వేరియంట్ ద్విచక్ర వాహనాన్ని విడుదల చేశారు. అధునాతన ఫీచర్లతో దీనిని లాంచ్ చేశారని, దీనికి ఏడేళ్ల ఎక్స్‌టెండెడ్ వారంటీ ఉందని, వంద మంది లక్కీ విన్నర్లతో పాటు గ్యారంటీ రివార్డుగా రూ.5 వేలు అందిస్తున్నామని శ్రీ కృష్ణా గ్రూప్స్ అధినేత నారా శేషు తెలిపారు. కార్యక్రమంలో సుజుకి కంపెనీ సేల్స్ అండ్ సర్వీస్ రీజనల్ మేనేజర్లు శివరామకృష్ణ, సునీల్, ఏరియా సేల్స్ మేనేజర్ అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ చోరీ

జంగారెడ్డిగూడెం: మోటార్ సైకిల్ చోరీపై కేసు నమోదు చేశామని ఎస్సై షేక్ జబీర్ తెలిపారు. వేగవరం పడమటి వీధికి చెందిన బల్లే శ్రీను ఈ నెల 3న సాయంత్రం తన మోటార్ సైకిల్‌ను ఇంటి ముందు పార్క్ చేసి లోపలికి వెళ్లి తిరిగి వచ్చి చూసేసరికి కనిపించలేదన్నారు. బుధవారం శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టామని ఎస్సై తెలిపారు.

అయ్యప్పకు ప్రత్యేక పూజలు

జంగారెడ్డిగూడెం: మండలంలోని గుర్వాయిగూడెం శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి దేవస్థానంలో స్వామి జన్మ నక్షత్రమైన ఉత్తరా నక్షత్రం సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్న సమారాధన ఏర్పాటుచేశారు. కార్యక్రమాల్లో ప్రెసిడెంట్ చిన్ని వాసు స్వామి, సెక్రెటరీ గంగు జగన్ మోహన్‌రెడ్డి, కోశాధికారి కూనా పార్వతి, నెక్కలపూడి సూర్యచంద్రరావు పాల్గొన్నారు.

7న బీసీల సదస్సు

ఏలూరు రూరల్ : ఈ నెల 7న ఉదయం 10 గంటలకు ఏలూరు ఏటిగట్టు వద్ద యాదవ సంక్షేమ సంఘం భవనంలో బీసీల అవగాహన సదస్సు నిర్వహించనున్నట్టు ఏపీ బీసీ కులాల ఐకాస ప్రధాన కార్యదర్శి మార్గాని శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో 3 కోట్ల మంది బీసీలు బలమైన సామాజిక వర్గంగా ఉన్నప్పటికీ ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలతో పాటు అనేక రంగాల్లో వెనకబడ్డారని పేర్కొన్నారు. ఈ అంశంపై ఇప్పటికే ఏలూరు నగరంలోని 20 కులాల నాయకులతో చర్చించామని తెలిపారు. బీసీల్లో చైతన్యం తీసుకొచ్చి, కులాల వారీగా సమస్యలపై చర్చించేందుకు సదస్సు ఏర్పాటు చేశామని వివరించారు. బీసీ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

హామీలు నెరవేర్చే వరకూ పోరాటం



ఉంగుటూరులో తహసీల్దార్ రవికుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే వాసుబాబు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు



ఉంగుటూరులో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసిన వాసుబాబు, పార్టీ నాయకులు

- ప్రజల పక్షాన అండగా నిలుస్తాం
- ప్రజలను మరోసారి వెన్నుపోటు పొడిచారు
- వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, పీఏసీ సభ్యుడు పుప్పాల వాసుబాబు

ఉంగుటూరు: చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యుడు పుప్పాల వాసుబాబు అన్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహనరెడ్డి పిలుపుతో నియోజకవర్గం నలుమూలల నుంచి కదలి వచ్చిన పార్టీ కార్యకర్తలు, నాయకులు ఉంగుటూరులో కదం తొక్కారు. భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ ఆఫీసు సెంటర్‌లోని మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి అనంతరం వాసుబాబు మాట్లాడుతూ చంద్రబాబు తన మామను వెన్నుపోటు పొడిచి పదవి లాక్కున్నట్లే ప్రజలను ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ అని ప్రజలను నమ్మించి మోసం చేశారని వాసుబాబు విమర్శించారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం రూ.15 వేలు చొప్పున తల్లులు ఖాతాలో వేస్తానన్న హామీ ఏమైందని ఎద్దేవా చేశారు. బస్సు ఉచితమన్నారు ఏమైందని వాసుబాబు నిలదీశారు. 143 హామీలు ఇచ్చి పబ్బం గడుపుతూ ఏడాది పూర్తి చేశావు అసలు నీకు విలువ ఉందా అని ప్రశ్నించారు. మహిళలకు ఇస్తానన్న రూ.18 వేలు ఏమయ్యాయని ఎద్దేవా చేశారు. అమలు కాని హామీలు ఏమయ్యాయన్నారు. చంద్రబాబుకు వెన్నుపోటు పొడవడం, అబద్దాలు ఆడటం వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. వాలంటీర్లకు పది వేలు ఇస్తానని నమ్మించి వారినే తొలగించారన్నారు. పది వేల వాహనాలను పక్కన పెట్టి 45 వేల మంది ప్రజల పొట్టలు కొట్టారన్నారు. 50 ఏళ్లకే బీసీలకు పింఛన్ ఇస్తానని బీసీలను మోసం చేశావని వాసుబాబు విమర్శించారు. వైఎస్ జగన్ 30 లక్షల ఇళ్ల స్థలాలు, 10 వేల ఇళ్లు నిర్మిస్తే నీవు ఒక స్థలమైనా ఇచ్చావా అని ప్రశ్నించారు. మహానాడులో తండ్రీ కొడుకులను పొగడటానికే నాయకులకు సమయం సరిపోయిందన్నారు. 3 హెలికాప్టర్లలో చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ తిర గడానికి డబ్బు ఎక్కడి నుంచి వస్తుందని ప్రశ్నించారు. 50 వేల కోట్లతో అమరావతిని అభివృద్ధి చేస్తామని చెప్పి, 5వేల కోట్ల తమ జేబుల్లో వేసుకున్నారని దుయ్యబట్టారు. టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు గాదిరాజు సుబ్బరాజు, వైఎస్సార్‌సీపీ నా యకులు మరడమంగరావు, యెలిశెట్టి పాపారా వు, బాబ్జి, కొరిపల్లి జయలక్ష్మి, పుప్పాల గోపి, మంద జయలక్ష్మి, పెనుగొండ బాలకృష్ణ, రాయి పాటి సత్య శ్రీనివాసు, తమ్మగుంట భవాని, చనుమోలు రామకృష్ణ, పసుపులేటి సత్యనారాయణ, వెజ్జు వెంకటేశ్వరరావు, దండు రాము, కోడే కాశీ, అర్థవరం రాము, సంకు సత్యకుమర్, ముళ్లగిరి జాన్సన్, నడింపల్లి సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.

బాబూ ఎన్నికల హామీల అమలు ఎప్పుడు?



పూళ్ల నుంచి ఉంగుటూరుకు భారీగా తరలి వెళుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

భారీగా తరలిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

భీమడోలు: వెన్నుపోటు దినం సందర్భంగా బుధవారం ఉంగుటూరు మండలం నారాయణపురం వద్ద బాబూ ఎన్నికల హామీల అమలు ఎప్పుడు అంటూ వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్లకార్డులతో వినూత్న నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఆధ్వర్యంలో ఉంగుటూరులో నిర్వహించిన వెన్నుపోటు దినం కార్యక్రమానికి భారీగా తరలి వెళ్లారు. భీమడోలు మండలంలోని ప్రతి గ్రామం నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలి రావడంతో రహదారులు జనసంద్రంగా మారాయి. స్వచ్ఛందంగా వారంతా మోటార్ బైక్‌లు, ఆటోల్లో తరలి వెళ్లారు. మండలంలోని భీమడోలు, గుండుగొలను, కోడూరుపాడు, దుద్దేపూడి, ఎంఎం పురం, పోలసానిపల్లి, అంబర్‌పేట, కొల్లేరు గ్రామాల నుంచి భారీ సంఖ్యలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు జాతీయ రహదారి పూళ్ల వద్దకు చేరుకొని అక్కడి నుంచి నారాయణపురం తరలి వెళ్లారు. జై జగన్ జైజై జగన్ అంటూ నినాదాలు చేశారు. చంద్రబాబు కూటమి ఎన్నికల్లో సూపర్‌సిక్స్ పేరుతో అమలుకు సాధ్యం కాని హామీలిచ్చి ప్రజలను మోసగించారని పలువురు నేతలు కూటమి పాలనను దుమ్మెత్తి పోశారు. మామను వెన్ను పోటు పొడిచి అధికారం చేజిక్కించుకున్న చంద్రబాబు ఈ ఎన్నికల్లో ప్రజలను దగా చేసి గద్దెనెక్కాడని, ప్రజలు వచ్చే ఎన్నికల్లో చరమగీతం పాడడం ఖాయమని పేర్కొన్నారు.

ఎన్నికల హామీలను గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం

పెదపాడు: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను టీడీపీ ఎన్నికల తరువాత వాటిని గాలికొదిలేసిందని వైఎస్సార్‌సీపీ నాయకులు విమర్శించారు. పెదపాడు తహసీల్దార్ కార్యాలయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలతో కూడిన వినతి పత్రాన్ని పెదపాడు తహసీల్దార్‌కు అందించారు. తొలుత మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపర్‌సిక్స్ హామీలతో పాటు 143 హామీల్లో ఒక్కటి కూడా



పెదపాడులో వైఎస్సార్ విగ్రహం వద్ద జోహర్లు అర్పిస్తున్న నాయకులు

నెరవేర్చలేదని, కూటమి ప్రభుత్వం తీరుతో అన్ని రంగాలు నిర్వీర్యమయ్యాయని చెప్పారు. తొలి ఏడాదిలోనే ఏకంగా రూ.15 వేల కోట్ల కరెంటు బిల్లులతో ప్రజలకు షాక్ ఇచ్చార



పెదపాడు తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

న్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళలు, బాలికలు, దళితులకు రక్షణ కరువైందని ఇది కూటమి ప్రభుత్వ నిర్వాకమన్నారు. వీటన్నింటిపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు కూటమి ఇచ్చిన హామీలు అమలు చేసేలా కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో పెదపాడు మండల కన్వీనర్ అప్పన ప్రసాద్, పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి, హస్తకళల కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ముదుగురు సూర్యనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు అక్కినేని రాజశేఖర్, గారపాటి బాస్కరరావు, పి.విజయ్‌బాబు, కామిరెడ్డి నాని, తేరా ఆనంద్, ముంగర సంజీవ కుమార్, పల్లెం ప్రసాద్, జానంపేట బాబు, వేమూరి జితేంద్ర, కట్టా ఏసుబాబు, తదితరులు పాల్గొన్నారు.

కదం తొక్కిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి భారీ ర్యాలీ

దెందులూరు: కూటమి ప్రభుత్వం ప్రజలను వెన్నుపోటు పొడిచిందని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం దారుణమని వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ ఏలూరు జిల్లా అధ్యక్షుడు తేరా ఆనంద్ అన్నారు. బుధవారం దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి క్యాంపు కార్యాలయం వద్ద దెందులూరు నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు వెన్నుపోటు దినం నిర్వహించారు. ప్లకార్డులు పట్టుకొని కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సూపర్ సిక్స్ హామీలు ఓట్ల కోసం ఇచ్చారా లేక ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం ఇచ్చారా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా తేరా ఆనంద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దళితుల పట్ల వివక్షత చిన్న చూపుతో పాలన సాగిస్తుందన్నారు. దెందులూరు ఏఎంసీ మాజీ చైర్మన్ కాపు సంఘం నియోజకవర్గ నాయకులు అప్పన ప్రసాద్ మాట్లాడుతూ ఓటమి ప్రభుత్వ పాలన



వెన్నుపోటు దినం కార్యక్రంలో ర్యాలీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

దుర్మార్గంగా సాగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచి నేటి వరకు వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలపై దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులతో వేధిస్తున్నారన్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా దళితులు, బీసీలపై దాడులు చేస్తున్నారన్నారు. వడ్డీల కార్పొరేషన్ మాజీ చైర్మన్ ముంగర సంజీవ్ కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు పవన్ కళ్యాణ్, పురంధరేశ్వరి విస్తృత ప్రచారం చేసి అమలు కాని హామీలు ఇచ్చారని వాటిని ఇప్పుడు మరిచారన్నారు. కేవలం అధికారం కోసమే అబద్ధపు హామీలు నమ్మలేని హామీలు ఇచ్చారన్నారు. వెన్నుపోటు పొడవటం, మోసం చేయడం అవసరం తీరిన తరువాత కాలితో తన్నడం చంద్రబాబుకు అలవాటేనన్నారు. దీనిపై పవన్ కళ్యాణ్ నోరు విప్పకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పదవిలో ఉంటే ఒకలా, లేకపోతే మరోలా ఉండడాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి ఏసు రాజు మాట్లాడుతూ మహిళలకు పెద్దన్నగా ఉంటానని, ఉచిత బస్సు ఏర్పాటు చేస్తానని, ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ అని చెప్పి చంద్రబాబు మహిళలను దారుణంగా మోసం చేశారన్నారు. రైతుకు సాయం, నిరుద్యోగ భృతి ఇలా సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం అయినా ఒక్క హామీ కూడా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. పదే పదే రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పైన చేస్తాం మీకు తోడుగా మేము ఉంటాం అంటూ మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారం చేపట్టి మునుపటి మాదిరిగానే చంద్రబాబు తన నైజాన్ని చాటుకున్నారన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు ప్లకార్డులతో నిరసనలో నినాదాలు చేశారు.

భారీ ర్యాలీ

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి సూచనలతో దెందులూరు నియోజకవర్గం నాలుగు మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో నాయకులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, పెదవేగి ఎంపీపీ తాతా రమ్యశ్రీ, దెందులూరు జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, దెందులూరు వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర, పెదపాడు వైస్ ఎంపీపీ అప్పన పద్మావతి, పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కామిరెడ్డి నాని, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోకల రాంబాబు, తొత్తడి వేదకుమారి, వైఎస్సార్‌సీపీ నాయకులు పల్లెం ప్రసాద్, ప్రభాకర్‌రావు, ఎం.సూర్యనారాయణ, జానంపేట బాబు, డీబీఆర్‌కే చౌదరి, కట్ట ఏసుబాబు, మేరీ రాజు, గొల్ల కిరణ్, కొంగర రత్నకుమార్, శనిపల్లి రామకృష్ణ (విష్ణు), పి సునీత, రఘు, ప్రభుదేవా, రెడ్డియ్య, కనకరాజు, యలమర్తి రేవతి రామకృష్ణ, బాలస్వామి, వర్రి నారాయణ, కలపర్రు ఎంపీటీసీ పెదవేగి మండలం నాయకులు మేడికొండ కృష్ణారావు, చల్లగోల్ల తేజ, దెందులూరు మండలం నాయకులు నల్లూరి రామకృష్ణ, తోట ఆచ్చియ్య, విజయ్‌కుమార్, పండు, తొత్తడి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

భీమడోలు: యోగాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని భీమడోలు ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి అన్నారు. భీమడోలు గ్రామ పంచాయతీ వద్ద అంతర్జాతీయ యోగా మాసోత్సవంలో భాగంగా మండల స్థాయి యోగాసనాల పోటీల్లో భీమడోలు గ్రంథాలయ విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. 10 నుంచి 19 ఏళ్ల లోపు, 19 నుంచి 35 ఏళ్ల లోపు వారికి పలు రకాల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యోగా ట్రైనర్ పోలిశెట్టి సత్యనారాయణ విద్యార్థులు, మహిళలచే యోగాసనాలు చేయించారు. అనంతరం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా డైరెక్టర్ తుమ్మల ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి మాట్లా



యోగాసనాల పోటీల్లో మాట్లాడుతున్న ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి

డుతూ ఈ నెల 21వ తేదీన ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని వైజాగ్‌లో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యోగా డేను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్, గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్, సచివాలయ కార్యదర్శి హేమసుందర్, ప్రభు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ ఏడాది కాలువ తవ్వకం జరిగేనా?

ఉంగుటూరు: ఏలూరు గోదవరి కాలువ తవ్వకం పనులు ఈ ఏడాది అవుతాయా లేదా అనే మీమాంస రైతుల్లో నెలకొంది. ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఉమ్మడి జిల్లావాసే అయినా జిల్లాలో ప్రధాన కాలువగా ఉన్న ఏలూరు కాలువ తవ్వకానికి తగిన నిధులు కేటాయించ లేదు అనే విమర్శ రైతుల నుంచి వినిపిస్తోంది. నిడదవోలు నుంచి ఏలూరు వరకు కాలువ విస్తరించి ఉంది. తవ్వాల్సిన అవసరం ఉంది. ఇందు కోసం కేవలం రెండు కోట్లు కేటాయించారు. ఎపుడు ఈ ప్రాంత రైతులకు అన్యాయమే జరుగుతోందని రైతులు విమర్శిస్తున్నారు. నీటి సంఘాల ప్రతినిధులు అలంకార ప్రాయంగా ఉన్నారు. వారి మాటకు చెల్లుబాటు కావడం లేదనే నీటి సంఘాల ప్రతినిధులు అంటున్నారు. విజ్జేశ్వరం వద్ద నుంచి ఏలూరు కాలువ ఉంగుటూరు నియోజకవర్గంలో ఎక్కువ 20 కిలోమీటర్లు ప్రవహిస్తుంది. ఈ ప్రాంతంలో మేటలు వేసుకుని ఉండటంతో గుండుగొలను, ఆపై ప్రాంతాలకు నీటి ప్రవాహ వేగం తగ్గిపోతోంది. ఈ తరుణంలో ఏలూరు గోదవరి కాలువ తవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాలువకు నీరు కట్టడం ఆలస్యమైంది. దీనికి తోడు కాలువలో నీరు తీయలేదు. ఇటీవల వర్షం కురవడంతో కాలువలోకి నీరు చేరింది. ఇప్పట్లో తవ్వే పరిస్థితులు కనిపించడం లేదు. వచ్చిన నిధులతో ఆఖరి నిమిషంలో తవ్వేస్తామని చెప్పుకోవడానికి తూతూమంత్రంగా తవ్వుతారని రైతులు విమర్శలు చేస్తున్నారు. ఈ లోపు నీరు వచ్చేస్తుందని చెబుతున్నారు.



నీటితో ఉన్న ఏలూరు గోదావరి కాలువ

మండుటెండలతో జనం ఉక్కిరిబిక్కిరి

గణపవరం: మండుటెండలతో నిండివుండే మే నెలలో వాతావరణం చల్లబడటంతో ఊపిరి పీల్చుకున్న ప్రజలకు జూన్‌లో చుక్కలు చూపిస్తుంది. మేలో ఉండే ఎండలకు మించిపోయి, ఉక్కబోతతో ప్రజలు రెండు రోజులుగా అల్లాడిపోతున్నారు. రోహిణి కార్తెలో సైతం వర్షాలు పడి వాతావరణం చల్లబడటంతో ప్రజలు ఇక వేసవి తాపం నుంచి బయటపడ్డామని సంబరపడ్డారు. కాని జూన్ ఒకటో తేదీ నుంచి మొదలైంది అసలు వేసవి. రెండు రోజులుగా విపరీతమైన ఎండలు, దానికి తోడు ఉక్కబోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉదయం 8 గంటల నుంచే వేడిగాలులు, ఎండ తీవ్రత మొదలై సాయంత్రం 6 గం



ఎండ తీవ్రతకు నిర్మానుష్యంగా మారిన గణపవరం మెయిన్‌రోడ్డు



భానుడి ప్రతాపానికి ముసుగులతో వెళుతున్న మహిళలు

టల వరకూ కొనసాగుతున్నాయి. దీంతో ఉదయం 10 గంటలు దాటితే రోడ్లు నిర్మానుష్యంగా మారిపోతున్నాయి. వాపారులు సైతం మధ్యాహ్నం తమ దుకాణాలు మూసి వేస్తున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వచ్చిన వారు గొడుగు నీడన, నెత్తిన పైట చెంగులు కప్పుకొని వెళుతున్నారు. ఫ్యాన్లు, ఏసీలు లేకుండా క్షణం కూడా ఉండలేకపోతున్నారు. ఈ వాతావరణం మరి కొద్ది రోజులు ఉంటుందని వాతావరణ శాఖ ప్రకటించడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.